# పరీక్ష

రచన :
శ్రీ ము. కృష్ణమూర్తి పట్నాయక్

దేవగడ్ సంస్థానపు దివాను సర్దార్ సుజనసింహుడు వృద్ధుడయ్యేసరికి భగవంతుడు జ్ఞాపకానికి వచ్చాడు. మహారాజుగారి దగ్గరకు వెళ్ళి, "మహారాజా! దాసుడు శ్రీమాన్ లవారి సేవ నలభైఏళ్ళవరకూ చేశాడు. ఇప్పుడు నా వయస్సుకూడా మళ్ళింది. రాచకార్యాలు నిర్వహించే శక్తి నశించింది. ఎక్కడైనా పొరపాటు సంభవిస్తే ముసలికాలంలో మచ్చవస్తుంది. ఏవత్ జీవితంలోని మంచిపేరంతా బూడిదలో పోసిన పన్నీరయిపోతుంది" అని మనవిచేశాడు.

రాజావారు, అనుభవశీలుడూ, నీతికుశలుడూ అయిన తమ దివానుని చాల ప్రేమిస్తూ ఉండేవారు. చాల బోధపరిచారు. కాని, దివానుగారు వినకపోతే తగ్గి అతని ప్రార్థన స్వీకరించారు. కాని, సంస్థానం కోసం కొత్తదివానుని అతనే వెతకాలని శర్తుపెట్టాడు.

మరునాడు దేశంలోని సుప్రసిద్ధ పత్రికల్లో దేవగడ్ కోసం సమర్థుడగు ఒక దివాను కావాలని ప్రకటనలు వెలువడ్డాయి. ఈ పదవికి అర్హులమని తలచేవారు ప్రస్తుతపు దివాను సర్దార్ సుజనసింహుని కొలువులో ఉండాలి. వారు గ్రాడ్యుయేట్లు అవాలనే అవసరం లేదు. కాని, ఆరోగ్యవంతులవ్వాలి. అనారోగ్యులు ఎట్టిశ్రమపడనక్కరలేదు. ఒకలనెవరకు అభ్యర్థుల నడవడికలు, అనివారవ్యవహారాలు చూడబడతాయి. విద్యలో స్వల్పం, కాని కార్యదక్షతలో అధికంగా విచారణచేయబడుతుంది. ఈ పరీక్షలో పూర్తిగా నెగ్గిన వ్యక్తి ఈ ఉన్నతపదవిని అలంకరిస్తాడు.

## 2

ఈ ప్రకటన దేశమంతటా సంచలనం కలిగించింది. ఇటువంటి ఉన్నత పదవి ఎలా ఆకర్షించదు? కేవలం అదృష్టంయొక్క లీలావిలాసం. వందలకొలది వ్యక్తులు తమతమ భాగ్యరేఖల్ని పరీక్షించుకునేందుకు అంజవేశారు. రకరకాల కొత్త మనుష్యులు దేవగడ్‌లో కనబడసాగారు. ప్రతి రైల్లోంచి ఒక యాత్రలా అభ్యర్థులు దిగసాగారు. ఒకడు పంజాబునుంచి దిగబడేవాడు. మరొకడు మద్రాసునుంచి. ఒకడు కొత్త ఫాషన్‌లను ప్రేమించేవాడు. ఒకడు పాతపద్ధతుల్ని అంటిపెట్టుకునేవాడు. పండితులకు, మూర్ఖులకు కూడా తమ తమ అదృష్టాల్ని పరీక్షించుకునే అవకాశం దొరికింది. వ్యర్థంగా సర్టిఫికేట్ల పేర్లు ఘోషిస్తూ ఉండేవారు. వాటి అవసరం ఇక్కడ యేమీ లేదు. రంగు టోపీలు, పొడుగాటి పాతకాలపు కోట్లు, జుబ్బాలు దేవగడ్‌లో తమ సొంపును చూపసాగాయి. కాని, అందరికన్నా గ్రాడ్యుయేట్ల సంఖ్య ఎక్కువగా ఉంది. కారణం, సర్టిఫికెట్ల నిబంధన లేకపోయినప్పటికీ సర్టిఫికెట్లతో తెర కప్పి ఉంటుంది.

సర్దార్ సుజనసింహుడు ఈ పెద్దల గౌరవమర్యాదలకు చాల గొప్ప యేర్పాటు చేశాడు. మనుష్యులు తమ తమ గదుల్లో కూచుని ఉపవాసాలుంటే ముసల్మానుల్లా నెలలోని రోజుల్ని లెక్కపెట్టసాగారు. ప్రతి వ్యక్తి తనకు తోచిన విధంగా తన జీవితాన్ని చక్కని రూపంలో చూపెట్టడానికి ప్రయత్నించసాగారు. మిస్టర్ 'అ' పగలు తొమ్మిదిగంటలవరకూ పడుకుంటూ ఉండేవారు. అతను ఇప్పుడు తోటలో తిరుగుతూ ఉషా దర్శనాన్ని చేస్తూన్నారు. మిస్టర్ 'బి' కు హుక్కా తాగే దురలవాటుఉంది. కాని నేడు ఆయన చాలరాత్రికి తలుపులు మూసి చీకటిలో సిగరెట్లు తాగుతూన్నారు. మిసెర్సు 'ద' 'స' 'జ' లు వాళ్ల ఇళ్లల్లో నౌకర్ల పీకలమీద కూర్చునేవారు. కాని నేడు ఆ పెద్దలు 'అయ్యా!' 'బాబూ!' వగైరాలు అనీ నౌకర్లతో మాట్లాడరు. మహాశయుడు 'క' నాస్తికుడు. కాని, ఈనాడు వారి ధర్మనిష్టని చూసి దేవాలయంలోని పూజారికి పదచ్యుతుడయ్యే సందేహం కలుగుతోంది. మిస్టర్ 'ల'కు పుస్తకాలమీద కోపం. కాని, ఇప్పుడు పెద్ద పెద్ద గ్రంథాలు చదవటంలో నిమగ్నులై ఉంటున్నారు. ఎవరితోనైనా మాట్లాడండి, వినయవిధేయత, ఆచారపరాయథతల దేవతాస్వరూపులా అన్నట్టు కనపడుతూన్నారు. శర్మగారు అర్థరాత్రినుంచి వేదాలు

చదవడం మొదలుపెడుతూండేవారు. మాల్వీగారికి నమాజు, తలాబత్ తప్ప మరేపనీ లేదు; ఒక నెలరోజుల్లు జంజాటన ఎలాగో గడిపేస్తే, పని సఫలమైపోతే ఎవరడుగుతారు? అని వాళ్లు అనుకునేవారు. కాని మనుష్యుల్ని పరీక్షించే ఆ వృద్ధుడు చాటుగ కూర్చుని ఈ కొంగల్లో హంస ఎక్కడ దాక్కున్నదా అనిచూస్తుండేవాడు.

## 3


ఒకరోజు కొత్తఫేషనుగాళ్లకు 'హాకీ' ఆట అవుతుందని తెలియజేయబడింది. ఈ ప్రస్తావన హాకీలో నలిగిన ఆటగాళ్లు ముందుకు తెచ్చారు. ఇది కూడ చివరికి ఒక విద్యయేను. దీన్ని ఎందుకు దాయడం? కొంతనై పుణ్యాన్ని ప్రదర్శింపవచ్చు. సరే, అంతా రడీ. కోర్టు తీర్చారు. ఆట ఆరంభమైపోయింది. బంతి ఆఫీసులోని అప్రెంటిస్‌లా దెబ్బలు తినసాగింది.

దేవగడ్ సంస్థానంలో ఈ ఆట పూర్తిగ ఒక అపూర్వమైన విషయం. చదువుకున్న పెద్దమనుషులు చదరంగం. పేకలాంటి గొప్ప ఆటలు ఆడుతూండేవారు. పరుగెత్తడం, గెంతడం, లాంటి ఆటలు పిల్లల ఆటలని అనుకుంటూ ఉండేవారు.

ఆట చాల ఉత్సాహంగా ఆరంభమైంది. ఆటగాళ్ళు బంతిని కొడుతూ వేగంగా పరుగెడుతూంటే ఏదో ఒక అలమీదికి వచ్చేస్తోందా అనిపిస్తోంది. కాని, ప్రతి పక్షునుంచి ఆటగాళ్లు మీదికివచ్చే యీ అలను ఒక ఉక్కుగోడలా ఆపివేశేవారు.

సాయంకాలంవరకు ఈ సంరంభం ఉన్నా. మనుష్యులు చెమటల్లోమునిగిపోయారు. కళ్ళూ, ముఖం ఎఱ్ఱబడ్డాయి. పరుగెత్తుతూ అలసిపోయారు. కాని గెలుపు ఓటమిల నిర్ణయం ఇంకా కాలేకపోయింది.

చీకటైపోయింది. ఈ మైదానానికి కొంచెందూరంలో ఒక కాలవ ఉంది. ఆ కాలవమీద ఏవంతెనా లేదు. వెళ్లవచ్చే జనం ఆ కాలవలోంచి నడిచి రావడం పడుతూండేది. ఆట ఇప్పుడే బందు అయిపోయింది. ఆడగాళ్ళు కూర్చుని ఇంకా విశ్రాంతి తీసుకుంటూన్నారు. ఒక రైతు ధాన్యంతో నిండిన బండిని తీసుకుని ఆ కాలవకి వచ్చాడు. కాని, కాలవలో కొద్దిగ బురదగానే ఉంది. దాని గట్టుబండి ఎక్కలేనంత ఎత్తుగ ఉంది. అతను ఒక మారు ఎద్దుల్ని అదలిస్తాడు. ఒక మారు చక్రాల్ని చేతుల్తో తోస్తాడు. కాని బరువు ఎక్కువగా ఉంది. ఎద్దులు బలహీనంగా ఉన్నై, బండి



భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి "చెరపకురా-చెడేవు" లో ఎన్. టి. రామారావు లక్ష్మీరాజ్యం.

మీదికి ఎక్కడు. ఎక్కినా కొంతదూరం ఎక్కి మళ్ళీ చటుక్కున కిందికి వచ్చేస్తోంది. రైతు మాటిమాటికీ శక్తిని ఉపయోగిస్తాడు. కోపంతో ఎద్దుల్ని కొడతాడు. కాని, బండి గట్టెక్కే మార్గం కనబడదు. వ్యర్థంగా ఇటూ అటూ నిరాశతో చూస్తాడు. కాని, సాహాయ్యం చేసేవారు కనబడకుండా వున్నారు. బండిని ఒంటిగా విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్లనైనా వెళ్లలేకుండా వున్నాడు. గొప్ప ఆపదలో చిక్కుకున్నాడు. ఇంతలో ఆటగాళ్ళు చేతుల్లో కఱ్ఱలు పట్టుకుని తిరుగాడుతూ ఆ వైపునుంచి వార్చారు. రైతు భయపడేకళ్లతో వాళ్లవైపు చూశాడు. కాని, ఎవరిం సాహాయ్యం అడిగే సాహసం లేకపోయింది. ఆటగాళ్లుకూడా ఆ వైపు చూశారు. కాని కళ్లుమూసుకుని చూశారు. ఆ కళ్లల్లో సహానుభూతి లేదు. వాటిలో స్వార్థంవుంది, గర్వం ఉంది. కాని ఔదార్యం, వాత్సల్యం నామమాత్రమైనా లేదు.

## 4

కాని ఆ గుంపులో ఒక అతను - హృదయంలో దాక్షిణ్యం, సాహసం గలవాడు కూడా ఉన్నాడు. ఇవ్వాళ హాకీ ఆడుతూండగా అతని కాళ్లకి దెబ్బలు తగిలాయి. కుంటుతూ మెల్లిగ వస్తూన్నాడు. హఠాత్తుగ అతని దృష్టి బండిమీదపడింది. చటాలున ఆగిపోయాడు. రైతు ముఖం చూడగానే అతనికి సంగతంతా తెలిసిపోయింది. కఱ్ఱ ఒకపక్క ఉంచివేశాడు. కోటు విప్పివేసి రైతుదగ్గిరికి వెళ్లి బండిని గట్టెక్కించి వేసేదా అన్నాడు.

రైతు ధృడమైన ముఖంగల ఒక పొడుగాటి మనిషి ఎదట నిలుచుని ఉండడం చూశాడు. వంగి; "చిత్తం. తమతోనే నెలా చెప్పను?" అన్నాడు "ఇక్కడ చాల సేపటినుంచి చిక్కుకుని ఉన్నట్టు తెలుస్తోంది. సరే, నీవు బండిమీది కెళ్ళి ఎద్దుల్నితోలు. నేను చక్రాల్నితోస్తాను. ఇంతలో బండిమీదికి వెళ్ళిపోతుంది." యువకుడన్నాడు.

రైతు బండిమీది కెళ్ళి కూర్చున్నాడు. యువకుడు బలంగా చక్రాల్ని బయటికి వచ్చేలా తోశాడు. బురత చాల ఎక్కువగా ఉంది. ముడుకులవరకు అతను కూరుకు పోయాడు. కాని, సాహసం అపజయం పొందలేదు. అతను మళ్లాతోశాడు. అటు రైతు



"శామపర్వానా" లో
సురయా.

ఎద్దుల్ని అదలించాడు. ఎద్దులికి ఊతదొరికింది. సాహసం కూడగట్టుకుని మెడలువంచి ఒక్కమాటు లాగేసరికి బండి కాలవమీద నిలిచింది.

రైతు చేతులు జోడించి యువకుని ఎదుట నిలుచున్నాడు. "బాబూ! నన్ను తమరు ఇవాళ రక్షించారు. లేకుంటే రాత్రంతా ఇక్కడ ఉండవలసివచ్చేది." అన్నాడు.

యువకుడు నవ్వి, 'అయితే ఇప్పుడు నాకేదైనా బహుమానం ఇస్తారా?' అన్నాడు.

భగవంతుడు దయతలిస్తే దివాన్‌గిరి తమకే దొరుకుతుంది' గంభీరంగా అన్నాడు రైతు.

యువకుడు రైతువైపు ధ్యానంగా చూశాడు. అతని మనస్సులో సందేహం కలిగింది. ఇతను సుజనసింహుడు కాడుగదా? గొంతుకు తెలుస్తోంది. ముఖంగిఖం కూడా అలానేఉంది. రైతుకూడా అతనివైపు తీవ్రదృష్టితో చూశాడు. బహుశా అతని మనస్సులోని సందేహాన్ని గ్రహించాడేమో, నవ్వుతూ, 'లోతునీటిలో గాలిస్తేనే ముత్యాలు దొరుకుతాయి!' అన్నాడు.

నిర్ణీతమైన నెల పూర్తిఅయిపోయింది. ఎన్నికరోజు అభ్యర్థులు వచ్చింది. వేకువనుంచే తమ అదృష్టఫలితాన్ని వినడానికి ఉత్సాహపడుతూన్నారు. క్షణమొక యుగంగ ఉంది. ప్రతిఒకముఖం మీద ఆశనిరాశాచ్ఛాయలు కనబడుతున్నాయి. ఇవ్వాళ ఎవరి అదృష్టం పండుతుందో తెలీదు. ఎవరిమీద లక్ష్మీకటాక్షం కలుగుతుందో తెలీదు.

సాయంత్రం రాజుగారి దర్బారు అలంకరించారు. నగరంలోని భూస్వాములు, ధనస్వాములు, సంస్థానంలోని కార్మికులు, దర్బారుకు సంబంధించినవాళ్లు, దివానుపదవికోసం వచ్చిన అభ్యర్థుల సమూహంఅంతా రకరకాలుగ ముస్తాబై వచ్చి దర్బారులో కూర్చున్నారు. అభ్యర్థుల గుండెలు కొట్టుకొనసాగాయి.

అప్పుడు సర్దార్ సుజనసింహుడు నిల్చొని అన్నాడు: 'దివానుపదవి కోసం వచ్చిన నా అభ్యర్థమహాశయులారా! నేను తమకు శ్రమకలిగించినందుకు నన్ను క్షమించండి. నాకు ఈ పదవికోసం ఎలాంటివాడు కావలసివచ్చాడంటే ఎవరి హృదయంలో దయ, దానితోసహా ఆత్మబలంఉందో అలాంటివాడు కావలసివచ్చును. హృదయం—ఔదార్యంగలదిగా ఉండాలి. ఆత్మబలం—విపత్తుల్ని ధైర్యంగా ఎదుర్కొనగలదిగా ఉండాలి. ఈ సంస్థానం అదృష్టవశాత్తు మాకు ఇలాంటివాడు దొరికాడు. ఇలాంటి గుణాలు కలవాళ్ళు ఈ ప్రపంచంలో తక్కువ. ఉన్నవారు కీర్తిప్రతిష్టల శిఖరాన్ని అందుకున్నారు. వాళ్ళవరకు మనం వెళ్లలేం. పండిత జానకీనాథ్‌లాంటి దివానుని పొందినందుకు సంస్థానాన్ని నేను అభినందిస్తున్నాను'

సంస్థానంలోని కార్మికులు, భూస్వాములు జానకీనాథ్ వైపు చూశారు. అభ్యర్థులందరిం కళ్ళు అటువైపు తిరిగాయి. కాని ఆ కళ్ళల్లో సత్కారం ఉంది; ఈ కళ్ళల్లో ఈర్ష్య!

సర్దార్‌గారు మళ్లా అందుకున్నారు, 'ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తే మీరు ఎట్టి నష్టం కలగదు. ఎవరైతే స్వయంగా గాయంపడి కూడా ఒక పేదరైతుయొక్క నిండు బండిని ఊబినుంచి లేవదీసి కాలవమీదికి ఎక్కించాడో అతని హృదయంలో, సాహసం, ఆత్మబలం, ఉదారతలు వసించి ఉన్నాయి. ఇటువంటి మనిషి బీదల్ని ఎప్పుడూ కష్టపెట్టడు. అతని సంకల్పం స్థిరమైనది. ఆ సంకల్పమే అతని మనస్సుని స్థిరంగా ఉంచుతుంది. అతను దెబ్బ తినవచ్చును. కాని దయాధర్మాలనుంచి ఎన్నడూ వైదొలగడు."

కథాంజలి

| | |
|---|---|
| విడిప్రతి | 0-4-0 |
| సం|| చందా | 4-0-0 |

(ప్రత్యేక సంచికలతోసహా)

అన్ని హిగ్గిన్ బాదమ్స్ బుక్‌స్టాల్స్‌లోనూ దొరకును.